www.akshratimes.com

తెలుగు దినపత్రిక

అక్షర టైమ్స్

మా అక్షరం ప్రజల పక్షం

కర్నూలు, నంద్యాల జిల్లా

వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# నంద్యాలలో 'సిగ్నేచర్ ఇండియా' ఎగ్జిబిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'సిగ్నేచర్ ఇండియా' 102వ ఎడిషన్ ఎగ్జిబిషన్ అండ్ సేల్ పోస్టర్‌ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే పేరుగాంచిన అతిపెద్ద ఎగ్జిబిషన్లలో ఒకటైన 'సిగ్నేచర్ ఇండియా' మొదటిసారిగా నంద్యాల పట్టణానికి రావడం సంతోషకరమని తెలిపారు దేశవ్యాప్తంగా ఉన్న 45 మందికి పైగా ప్రముఖ డిజైనర్లు రూపొందించిన ప్రత్యేక ఉత్పత్తులు ఒకే చోట లభించడం నంద్యాల వాసులకు ఒక మంచి అవకాశమని ఆయన తెలిపారు. ఏప్రిల్ 17 (శుక్రవారం) మరియు ఏప్రిల్ 18 (శనివారం) డి.వై.ఆర్ ఫంక్షన్ హాల్, ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో, బైపాస్ రోడ్, నంద్యాల నందు నిర్వహించడం జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ లో ఎత్నిక్ వేర్, వెస్ట్రన్ వేర్, కిడ్స్ వేర్, డిజైనర్ జ్యువెలరీ, ఫుట్ వేర్, హోమ్ డెకార్, ఫర్నిచర్ మరియు హ్యాండ్ లూమ్ ఉత్పత్తులు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయని తెలిపారు . ఈ ప్రదర్శనను నంద్యాల ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున సందర్శించి జాతీయ స్థాయి డిజైనర్ల ఉత్పత్తులను తిలకించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు సుబాస్ , రూప, సీనియర్ జర్నలిస్ట్ పసుపులేటి జనార్ధన్ , కామిని మల్లికార్జున పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి అండగా ఎమ్మెల్యే పార్థసారథి - బ్యాటరీ సైకిల్ కోసం తక్షణ చర్య



**ఆదోని,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం గంగుల పాట ఈరన్న వికలాంగులకు పెద్ద తుంబళం మండల మైనార్టీ అధ్యక్షుడు కాసిపీరా ఎమ్మెల్యే పార్థసారధికి గ్రామానికి చెందిన గంగుల పాట ఈరన్న కు రెండు కాళ్ళు లేని వికలాంగుడుతన రోజువారి జీవితంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పార్థసారధికి తెలియజేశాడు. ఎమ్మెల్యే పార్థసారథి వెంటనే స్పందించి వికలాంగుడి పరిస్థితిని గమనించిన అతనికి సహాయం అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి సంబంధిత అధికారులతో మాట్లాడి. ప్రభుత్వం ద్వారా బ్యాటరీ సైకిల్ మంజూరు చేయిస్తానని దరఖాస్తు తక్షణమే పంపించాలని వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి అవసరమైన సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధ్యత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## సహకార రంగ పరిరక్షణే ధ్యేయం నంద్యాలలో 'సహకార చైతన్య యాత్ర' ఉద్ధృతం





**నంద్యాల,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంకుల ఉద్యోగుల సంఘం (ఏపీసీసీబీఎల్ ) 61వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన 'సహకార చైతన్య యాత్ర', గురువారం నంద్యాలకు చేరుకుంది. సహకార రంగ పునర్నిర్మాణం, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ఈ యాత్రకు నంద్యాల పట్టణంలో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఏ.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ,సహకార రంగంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, ఈ వ్యవస్థపై నమ్మకాన్ని పెంచడమే ఈ 1300 కిలోమీటర్ల యాత్ర ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఏప్రిల్ 13న శ్రీకాకుళంలో ప్రారంభమైన ఈ యాత్ర విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడ, గుంటూరు మీదుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోకి ప్రవేశించిందని, ఇక్కడి నుంచి అనంతపురం వైపు సాగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజకీయ కక్ష సాధింపు చర్యల వల్ల సహకార బ్యాంకులు, సంఘాలు కుదేలవుతున్నాయని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల పేరుతో విచారణలు జరిపి ఉద్యోగులను వేధించడం సరికాదని, మితిమీరిన రాజకీయ జోక్యం వల్ల ఈ రంగం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతోందని విమర్శించారు. రైతాంగానికి, సామాన్య ప్రజలకు వెన్నెముకగా నిలిచే సహకార రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ఈ వ్యవస్థను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయసింహారెడ్డి, బేబీ అయిషా, హుస్సేన్ బాషా, సుకెన్ రెడ్డి, మని సందీప్, సహకార ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పార్థసారథి

- ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా 25 లక్షల వరకు వైద్యం పొందవచ్చు ఎమ్మెల్యే పార్థసారథి

- ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందేటప్పుడు 104 సేవలను వినియోగించుకోండి



**ఆదోని,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** ఆదోని నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలువైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్సచేపించుకున వైద్యం కోసం ఖర్చయిన రూపాయలు బిల్లులను సీఎం సహాయ నిధి కింద ఎమ్మెల్యే పార్థసారథి క్యాంప్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్న 50 మంది లబ్బేదారులకు ప్రభుత్వం నుంచి 18,72,942 రూపాయలు సీఎం సహాయ నిధి కింద మంజూరైనది. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో గురువారం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి సీఎం సహాయ నిధి కింద మంజూరైన 50 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడమైనది. ఆరెకల్ గ్రామానికి చెందిన రామాంజని స్కూటర్ మీద తమ ఊరుకు వెళుతుండగా అనుకోకుండా యాక్సిడెలో కాల కు తీవ్ర గాయం కావడంతో వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లడమైనది. ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయమని బాధ్యతలు కుటుంబ సభ్యులు డాక్టర్లు ను సంప్రదించడమెనది. డాక్టర్లు మాత్రం ఇంతకుముందు ఆపరేషన్ అయింది కనుక మళ్ళీ ఆరోగ్యశ్రీ కింద రాదు అని డాక్టర్లు చెప్పడంతో తనకున్న పొలం మీద సుమారుగా తొమ్మిది లక్షల రూపాయల అప్పుగా తీసుకువచ్చి రామంజి నికి వైద్యం చేయించగా అప్పుల పాలై తనకున్న రెండు ఎకరాల పొలమును అమ్ముకున్నాని బాధ్యతడు రామాంజిని ఎమ్మెల్యే పార్థసారథి ముందు చెప్పుకున్నాడు.వైద్యం కోసం ఖర్చయిన రూపాయల బిల్లులను ఎమ్మెల్యే పార్థసారథి క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద దరఖాస్తు చేయగా నాకు ప్రభుత్వం నుంచి సీఎం సహాయనిది1,08,000 రూపాయలు చెక్కు ఎమ్మెల్యే పార్థసారథి చేతుల మీదుగా అందుకున్నానని బాధ్యుతుడు కూటమి ప్రభుత్వంనికి ఎంతో రుణపడి ఉంటానని నాకు ఈ సహాయం అందించిన ఎమ్మెల్యే పార్థసారధికి రుణపడి ఉంటానని బాధ్యతుడు తెలిపాడు. అనంతరం ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లేటప్పుడు ముందుగా 104 కు ఫోన్ చేసి ఆరోగ్యశ్రీ కింద ఈ వ్యాధికి ఏ హాస్పిటల్ లో వైద్యం ఉంది అని సమాచారం కోరండి. 104 సిబ్బంది వెంటనే మీకు సమాచారం నగరాలు వారిగా జిల్లాల వారీగా హాస్పిటల్ పేర్లు వారిగా సమాచారం తెలుపుతుంది. బాధ్యతలు వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళినప్పుడు డాక్టర్లు ఇంతకుముందు బాధ్యతనికి ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ అయింది. కావున మళ్లీ ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేయడానికి కుదరదు అన్నప్పుడు ప్రభుత్వం తరపున ఆరోగ్య మిత్ర కు ఫిర్యాదు చేయండి అప్పటికి కూడా స్పందన రాకపోతే 104 కు ఫోన్ చేసి మీకున్న సమస్యను తెలపండి 104 సిబ్బంది స్పందించి అప్పుడే డాక్టర్లకు ఫోన్ వస్తుంది బాధ్యతనికి కూడా ఫోన్ వస్తుందిని బాధ్యతునికి 100% శాతం వైద్య చికిత్సలు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా 25 లక్షల వరకు వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. ఆరెకల్ రామాంజిని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం కోసం తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చయింది. వైద్యం కోసం ఖర్చయిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ప్రభుత్వం నుంచి సీఎం సహాయ నిధి 1,8,000 రూపాయలు వచ్చిందని తెలిపారు. ఈ పరిస్థితి రాకుండగా కుటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం 4000కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది. రాష్ట్రంలో ఎవరికి కూడా ఇలాంటి అన్యాయం జరగకూడదని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే పార్థసారథి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆధురి విజయకృష్ణ, జనసేన పార్టీ మండల ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు, నాగరాజు గౌడ ఉపేంద్ర కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం



**నంద్యాల,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** రాష్ట్రవ్యాప్తంగా విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో న్యూక్లియస్ కళాశాల ప్రభంజనం సాధించింది. జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా బి. ధరణి మరియు కే.సాయి ధరణి 470 మార్కులకు గాను, 466 మార్కులు సాధించారు. జి పూజిత, టి. నవనీత్ కుమార్, ఎస్. అలీషా, పాల్ చక్రధర్ 465 మార్కులు సాధించారు. ఎస్. వెంకట పవన్ జి. నాగేశ్వర్ కె. విష్ణువర్ధన్ పి. సునందన 464 మార్కులు సాధించారు. మొత్తం మీద 31 మంది విద్యార్థులు 460 పై మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్. ఫౌజియ సయ్యద్ సన 455 మార్కులకు గాను, 451 మార్కులు సాధించారు. కే.వెంకట బిందుప్రియ 449 మార్కులు అలాగే ఎం రిజ్వానా, ఎన్. బాల మౌనిక, పి. అర్షియా 448 మార్కులు సాధించారు. మొత్తం మీద 14 మంది విద్యార్థులు 445 మార్కులు పైగా సాధించారు. జూనియర్ ఎం ఇ సి విభాగంలో 500 మార్కులకు గాను పవిత్ర అవెంజలిన్ 495 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచారు. మరియు లిఖిత 494 కావ్య కుసుమ 492 సంకీర్తన, చరణ్ 491 మార్కులు సాధించారు.మొత్తం మీద ఐదు మంది విద్యార్థులు 490 పైగా మార్కులు సాధించారు జూనియర్ సీఈసీ విభాగంలో 500 మార్కులకు గాను, అత్యధికంగా మయేషా తబసుమ్, కుముదిత 493 మార్కులు సాధించి స్టేట్ టాపర్లు గా నిలిచారు. వివేక్ 486 మార్కులు సాధించారు. మొత్తం మీద నలుగురు విద్యార్థులు 480 మార్కులు పైగా సాధించారు. సీనియర్స్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను బి. పూజిత , ధరణి లక్ష్మి 989 మార్కులు, డి. భాను 987, జి. తన్మయి రెడ్డి 986, ఎస్.అస్వక్ 985, ఎస్ అబ్దుల్ వహీద్, వి. వెంకట నాగ తేజ,సి మధుసాహితి 982 మార్కులు సాధించారు. మొత్తం మీద ఎంపీసీ విభాగంలో 980 మార్కులు పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఎస్ రమ్షియా 985, బి. మౌనిక 982, కే సురేష్ 979, ఎస్ ఆయేషా 978, ధనుష్క 976 మార్కులు సాధించారు. మొత్తం మీద 970 కి పైగా మార్కులు 8 మంది విద్యార్థులు సాధించారు. సీనియర్ ఎంఈసీ విభాగంలో 1000 మార్కులకు గాను ఆర్ పి. ఉత్తేజ్ 965, ఎస్. రోషిని 954 మార్కులు సాధించారు. సీనియర్ సిఈసి విభాగంలో 1000 మార్కులకు గాను సి .ల్ .ర్ గాయత్రి 950 మార్కులు సాధించారు. ఈ విధంగా అత్యధిక మార్కులకై కృషి చేసిన విద్యార్థులను, కళాశాల అధ్యాపకులను, నాన్ టీచింగ్ సిబ్బందిని కళాశాల కరస్పాండెంట్ మురళీధర్ రెడ్డి, డైరెక్టర్ వాసుదేవరెడ్డి అభినందించారు.మా కళాశాల పై నమ్మకంతో విద్యార్థులను చూపించిన తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా అందరూ మంచి మార్కులతో విజయం సాధించారని అన్నారు.ప్రతి యేటా మమ్మల్ని ఆదరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.నంద్యాల పట్టణ ప్రజల సహకారంతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధిస్తూ ఉండడంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు.మా కళాశాలకు సేకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు,పేరున కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో వెలాసిటీ విద్యార్థుల హవా



**నంద్యాల,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** కళాశాల ఆరంభం నుండి అదే సంచలనం అద్వితీయ ఫలితాల ప్రభంజనం !, నంద్యాల పట్టణంలో స్థానిక పద్మావతి నగర్ లోని వెలాసిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సంచలన మార్కులు సాధించారని కళాశాల కరస్పాండెంట్ కే శ్రీనివాసరావు తెలియజేశారు. గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో కరెస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల ఆరంభం నుండి విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధిస్తూ ప్రతిష్టాత్మకమైన ఐఐటి కళాశాలలో సీట్లు , అలాగే బోర్డ్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. 2026 జనవరిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కళాశాల విద్యార్థిని ఎం .మనీషా 99.23 పర్సంటైల్ సాధించి టాపర్ గా నిలిచారని, అలాగే, కే. తనీష్ 96.54 పర్సంటైల్ సాధించి జాతీయస్థాయిలో వెలాసిటి ఖ్యాతిని నిలిపారు. ప్రిన్సిపల్ ఒ అకడమిక్ హెడ్ మాధవీ లత మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీ విభాగంలో కే .తేజశ్రీ - 464 మార్కులు , బి . శ్రావణి 463 మార్కులు, పి . భార్గవి 463 మార్కులు, ఎస్ . రియాజుద్దీన్ 463 మార్కులు, డి . చాంద్ భాషా 460 మార్కులు, జే . భవిత 460 మార్కులు, పి . జ్యోతిక 460 మార్కులు తో పాటు ప్రతి నలుగురిలో ఒకరు 400 పైగా మార్కులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో ఎం . ప్రియదర్శిని 442 మార్కుల తో పాటు అత్యధికంగా 75 మంది జూనియర్ విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. సీనియర్ ఎంపీసీ విభాగంలో బి .సంజన 986 మార్కులు , ఎన్ . యశస్వి 982 మార్కులు, కే . రోహిత్ కుమార్ 981 మార్కులు, ఎం . గౌరి 980 మార్కులతో పాటు ప్రతి ముగ్గురిలో ఒకరు 900 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. అలాగే సీనియర్ బైపీసీ విభాగంలో ఎస్ .సమర ఫాతిమా 979 మార్కులు, ఎస్ . సమీరా సమ్రీన్ 978 మార్కులు, ఎస్ . రేష్మ 978 మార్కులు తో పాటు 73 మంది సీనియర్ విద్యార్థులు 900 పైగా మార్కులు సాధించి కళాశాల ప్రతిభను రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేశారని తెలియజేశారు. అనంతరం,పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు . ఈ అభినందన సభలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవీయ విలువలు ప్రతిబింబించే రచనలు - బొల్లుకే సొంతం

మేఘాలయ గవర్నర్ గణేషన్ గారి నుండి అందుకుంటున్న అభినందన పత్రం





**పోరుమామిళ్ల,ఏప్రిల్16.అక్షర టైమ్స్:-** కడపజిల్లా కలసపాడు మండలానికి చెందిన బొల్లు సుబ్బయ్య కుమారుడైన బొల్లు రామమహన్ సాహిత్య సేవ సంప్రదాయ తోవ సమాజాన్ని మేల్కొల్పే రీతిలో రచనలు చేస్తూ పాఠకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.రచయిత బొల్లు రామమోహన్ కవితల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు ప్రభుత్వ స్వచ్ఛంద సంస్థల పురస్కారాలతో పాటు అప్పటి మారిసెష్ ఉపరాష్ట్రపతి పరమశివం పిళ్లై తో, తమిళనాడు గవర్నర్ కే రోశయ్య, మేఘాలయ గవర్నర్ గణేషన్, వంటి ప్రముఖులతో ఎన్నో సత్కారాలు పొందిన కవి. సామాజిక దృక్పథంతో ఆయన వ్రాసిన కవితలు, వ్యాసాలకు ప్రముఖుల అభినందనలు అందుకున్నారు. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు మానవీయ విలువలు ప్రతిబింబించే రచనలు చేస్తూ అన్ని వర్గాల పాఠకుల మన్ననలు అందుకున్నారు. ప్రముఖ కవులను ఆదర్శంగా తీసుకొని సమాజాభివృద్ధి కోసం సాహిత్య సామాజిక సేవలు అందించడం తనకు సంతృప్తినిస్తోందని బొల్లు రామ మోహన్ చెబుతున్నారు.

**అందుకున్న పురస్కారాలు :**

2011న హైదరాబాదులోని రవీంద్రభారతిలో సేవా భారతి రత్న మాడుగుల ఫణి శర్మ గారు అందజేశారు. 2011 ఆగస్టులో విజయవాడలో ప్రపంచ రెండవ రచయితల సదస్సులో కేంద్ర సాహిత్య అకాడమీ చైర్మన్ తో సత్కారం. 2012 జనవరి 26న హైదరాబాదులోని రవీంద్రభారతిలో అప్పటి డిజిపి అరవింద రావు సేవారత్నతో సత్కరించారు. 2012 నాల్గవ ప్రపంచ తెలుగు మహాసభలలో యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్ తో సత్కారం పొందారు. 2012 ఫిబ్రవరి 11న తిరుపతి అన్నమయ్య కళామందిర్ లో సురభారతి అవార్డు అప్పటి టిటిడి పురాణ ఇతిహాస్ ప్రత్యేక అధికారి సముద్రాల లక్ష్మణయ్య చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. 2012 జూలై 20న ద్రవిడ విశ్వ విద్యాలయం వైశాన్సులర్ కంకణాల రత్నమయ్య ఆంధ్ర రత్న అవార్డును వైజాగ్ లో అందజేశారు. 2013 త్యాగరాజ భవనంలో జ్ఞానస్పీట్ అవార్డు గ్రహీత డాక్టర్ సి నారాయణ రెడ్డి చెలిమి అవార్డును ప్రధానం చేశారు. 2014 మార్చిలో తమిళనాడు గవర్నర్ హాల్లో అప్పటి గవర్నర్ కె రోశయ్య సేవారత్న అవార్డును ప్రధానం చేశారు. 2014 విజయవాడలోని ప్రెస్ క్లబ్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కుటుంబరావు చేతుల మీదుగా సాహితీ భూషణ్ అవార్డును అందుకున్నారు. 2014 సెప్టెంబర్ లో సర్వేపల్లి ప్రతిభ అవార్డు డాక్టర్ బాబు రెడ్డి రిటైర్డ్ ఐఏఎస్ దైవాజ్ఞ శర్మగారు అందజేశారు. 2014 అక్టోబర్ లో హైకోర్టు జడ్జి రామలింగేశ్వరరావు దసరా పురస్కారం అందజేశారు. 2014 పీకాక్ ఎక్సలెన్సీ అవార్డు హైదరాబాదులోని సాహిత్య ప్రముఖుల చేత అందుకున్నారు. 2014 ఆగస్టు 15న కడప ఎంపీ అవినాష్ రెడ్డ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. 2014 నవంబర్లో ఢిల్లీలోని విక్కి ఆడిటోరియంలో మాజీ ఎన్నికల కమిషనర్ శర్మ, మాడభూషి శ్రీధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు.2015 ఫిబ్రవరిలో ప్రపంచ మూడవ తెలుగు రచయితల సదస్సులో యాళ్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మండలి బుద్ధ ప్రసాద్ , తనికెళ్ల భరణి చేతుల మీదుగా సత్కారం పొందారు. 2015 ఎస్వీ యూనివర్సిటీలో తెలుగు రక్షణ వేదిక కార్యక్రమంలో అప్పటి ఎమ్మెల్సీ గాలి ముద్దు కృష్ణమ నాయుడు లతో సత్కారం పొందడం జరిగింది. 2016 ఎస్వీ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో టిటిడి చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి చే తెలుగు భాషా పురస్కారం అందుకున్నారు 25 12 2017 అష్టదశ శతస్వర భగవద్గీత భగవద్గీత జ్ఞానఝరి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డులో స్థానం పొందారు. డాక్టర్ చింత పార్టీ వెంకటాచారి డాక్టర్ సాయిశ్రీ పబ్లిక్ గార్డెన్ నాంపల్లిలో అందజేశారు.2017 ఆట ఇండియా అవార్డును అప్పటి సిబిఐ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ భద్రాచలంలో అందజేశారు. ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో రమణ చారి కలెక్టర్, ప్రశంసా పత్రంతో సత్కరించారు. 2022 సెప్టెంబర్ 4న హిందీ భాష శిక్షణకి మహత్వ సెమినార్లో ఉత్తరప్రదేశ్ వారు సత్కరించారు. 24/9/2023 సాహితీ భారతీ పురస్కారం ఉత్తర ప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి డాక్టర్ రవీంద్ర శుక్లా హైదరాబాదులో అందజేశారు.29/9/2023 నా సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ ఎస్ సర్రాజు ప్రశంస పత్రంతో సత్కరించారు.7/1/2024 నాగాలాండ్ గవర్నర్ గణేషన్ రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభ రాజమండ్రిలో అభినందన పత్రం అందజేశారు.11/1/2024 ఏలూరులో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ పిల్లం గొర్ల శ్రీలక్ష్మీ సంక్రాంతి పురస్కారం అందజేశారు.21/7/2024 నా హిందూ ఉపాధ్యాయ సమితి వ్యాస మహర్షి పురస్కారం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కర్నూలులోని టీజీ వెంకటేష్ కళాక్షేత్రంలో అందజేశారు.15/9/2024 నా కర్ణాటకలోని బళ్లారి కల్చరల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ వారు నాటక పితామహ ప్రముఖ కవి కోలాచలం శ్రీనివాసరావు జాతీయ పురస్కారం బళ్లారి గురు పీఠం అధిపతి కళ్యాణ స్వామి కన్నడ సాంస్కృతిక శాఖ ఏడి నాగరాజు అందజేశారు.23/11/2025 జాతీయ సాంస్కృతిక ఉత్సవాలలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మి షా సాహితీ సేవా పురస్కారం అందజేశారు. గురజాడ తెలుగు కవితా పురస్కారం గురజాడ అరుణ తిరుపతిలో అందజేశారు.ముంబైలోని సీడ్కో కన్వర్షన్ సెంటర్ వసీలో అంతర్జాతీయ తెలుగు మహోత్సవంలో అభ్యుదయపత్రంలో అమరావతి గురించి పాత్ర సమర్పణ చేసినందుకుగాను మారిష సూపర్రాష్ట్రపతి పరమశివం పెళ్లయి సత్కరించారు. నయా ముంబైలో తెలుగు వెలుగు కవితోత్సవంలో ముంబై రాజ్యసభ సభ్యులు ఆనంద్ భాస్కర్ సత్కరించారు. రచయితలను ప్రోత్సహించాలి సమాజాన్ని మేల్కొల్పేందుకు తమ వంతుగా కృషి చేస్తున్న రచయితలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలి సమాజంలో నెలకొన్న చెడును రూపుమాపేందుకు రచనలు దోహదపడతాయి విజ్ఞానాభివృద్ధికి నిలయాలైన గ్రంథాలయాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలి . రచయితల నుంచి కథా సంపుటి వ్యాసాలను సేకరించి పాఠకులకు అందుబాటులో ఉంచాలి పాఠకులనుంచి మంచి స్పందన రావడం సంతోషాన్ని కలిగిస్తోందన్నారు.

# బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి? విమానానికి ఇది ఎంతకంత ముఖ్యం




అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాలంటే కీలక సాక్ష్యం బ్లాక్ బాక్స్. బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించడం ద్వారా అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి కచ్చితమైన కారణాలు వెలుగులోకి వస్తాయని అధికారులు భావిస్తున్నారు. విమానంలో జరిగే ప్రతీది బ్లాక్ బాక్స్‌లో రికార్డ్ రేడియో ట్రాఫిక్, సిబ్బందితో జరిపే చర్చలు. పైలట్ల అనౌన్స్‌మెంట్, ప్రైవేట్ సంభాషణలు రికార్డ్. సాధారణంగా విమానాల్లోని బ్లాక్ బాక్స్, కంప్యూటర్ హార్డ్‌డిస్క్ లాంటిది. విమాన ప్రమాదాలు జరిగిన తర్వాత విచారణ సమయంలో కీలక పాత్ర పోషించేది బ్లాక్ బాక్స్. దీని వల్లనే అసలు విమాన ప్రమాదం ఎలా జరిగిందనేది తెలుస్తోంది. విచారణ అధికారులూ ఈ బ్లాక్ బాక్స్‌పైనే ఆధారపడుతుంటారు. విమానంలో జరిగే ప్రతి విషయాన్ని ఇది రికార్డ్ చేసుకుంటుంది. కేవలం కాక్‌పిట్‌లోని సంభాషణలే కాకుండా రేడియో ట్రాఫిక్, సిబ్బందితో జరిపే చర్చలు, పైలట్ల అనౌన్స్‌మెంట్, పైలట్లు ప్రైవేట్‌గా జరిపే సంభాషణలను సైతం రికార్డ్ చేస్తుంది. విమానం బయలు దేరినప్పటి నుంచి ల్యాండ్ అయ్యేదాక ప్రతీది ఇందులో రికార్డ్ అవుతుంది.

### బ్లాక్ బాక్స్ అంటే ఏమిటి?

ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బ్లాక్ బాక్స్‌లు ఉంటాయి. ఫ్లైట్ డేటా రికార్డర్, విమానం వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్, పైలట్ల సంభాషణలు, విమానంలో ఇతర శబ్దాల రికార్డ్ చేస్తుంది. పేరుకే బ్లాక్ బాక్స్ కానీ.. ఇది బ్రైట్ ఆరెంజ్ కలర్‌లో ఉంటుంది. ఇది ఏ తీవ్రమైన ప్రమాదాన్నైనా, ఎంతటి అగ్నినైనా తట్టుకొనేలా రూపుదిద్దుకున్న క్రాష్ రెసిస్టెంట్ డివైజ్. ప్రతి కమర్షియల్ విమానంలో ఇలాంటివి రెండు రికార్డర్లు ఉంటాయి. ఒకటి ఫ్లైట్ డేటా రికార్డర్.. ఇది విమానం వేగం, ఎత్తు, ఇంజిన్ పనితీరు, నియంత్రణ ఉపరితలాల కదలికలు వంటి టెక్నికల్ డేటాను రికార్డ్ చేస్తుంది. రెండోది కాక్‌పిట్ వాయిస్ రికార్డర్.. ఇది కాక్‌పిట్‌లో పైలట్ల సంభాషణలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో వారి కమ్యూనికేషన్లు, విమానంలో ఇతర శబ్దాలను రికార్డ్ చేస్తుంది. ఈ రెండు రికార్డర్‌లలోని డేటాను విశ్లేషించి ప్రమాదానికి ముందు విమానంలో ఏమి జరిగిందో పైలట్లు ఏమి మాట్లాడారో ఏ వ్యవస్థలు ఎలా పనిచేశాయో దర్యాప్తు అధికారులు తెలుసుకుంటారు. బ్లాక్ బాక్స్ ..ప్రమాదానికి దారితీసిన కచ్చితమైన కారణాన్ని గుర్తించి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను జరగకుండా నివారించేందుకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది. అందుకే బ్లాక్ బాక్స్ విమాన ప్రమాదంలో కారణాలను గుర్తించేందుకు కీలక సాక్ష్యం. ఈ బ్లాక్ బాక్స్ దొరికితే విమాన ప్రమాదానికి కారణాలు తెలుసుకోవడం సులువు అవుతుంది.

### బ్లాక్ బాక్స్ లభించాక ఏం చేస్తారు?

ప్రస్తుతం బ్లాక్ బాక్స్ కోసం వెతుకుతున్నారు. రెస్క్యూ పూర్తయిన వెంటనే దాన్ని వెలికితీస్తారు. అది దొరికిన తరువాత బ్లాక్ బాక్స్‌ను డిజీసీఏ లేదా విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ మెమొరీ డేటా డీకోడ్ చేస్తారు. ఆడియో, డేటాను తీస్తారు. రాడార్, %రూజ% లాగ్స్‌తో అనుసంధానిస్తారు. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి కొన్ని రోజులు నుంచి వారం వరకు పడవచ్చు.

### గతంలో బ్లాక్ బాక్స్ ద్వారానే దర్యాప్తు

జర్మన్‌వింగ్స్ విమాన ప్రమాదం (2015), మలేసియా ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాద కేసులు, 2020 కోజికోడ్ విమాన ప్రమాదం దర్యాప్తుల్లో బ్లాక్ బాక్స్ కీలక ఆధారమైంది. అప్పట్లో కూడా పైలట్ నిర్ణయాలు, రన్‌వే పరిస్థితులు అన్నీ దీని ద్వారానే తెలిశాయి. సాక్ష్యాలు లేకుండా జరిగిన ప్రమాదాల్లోనూ, బ్లాక్ బాక్స్ ద్వారానే నిజాలు వెలుగులోకి వచ్చాయి.

# రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు.. జీఎస్టీ జీఓఎం సిఫారసు..!



టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది. ఇక రూ.25 వేల పై చిలుకు ధర గల లగ్జరీ రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 నుంచి 28 శాతానికి పెంచాలని సూచించింది. రూ.15 వేల పై చిలుకు విలాసవంతమైన బూట్లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని పేర్కొంది.

# కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!

ప్రస్తుతం డిగ్రీ లేదా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్‌లో చేరే వారికి ఉద్యోగం అనేది ఓ ఎమోషన్. తమ సొంత కాళ్లపై తాము నిలబడతామనే నమ్మకం కోసం చాలా మంది యువత కొత్త ఉద్యోగాల కోసం చూస్తూ ఉంటారు. అయితే ఉద్యోగం వస్తేనే సరిపోదని ఉద్యోగం వచ్చిన తర్వాత నుంచి ఫైనాన్షియల్ ప్లానింగ్ చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగం వచ్చిన వాళ్లు తీసుకోవాల్సిన ఫైనాన్షియల్ ప్లానింగ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మొదటి ఉద్యోగం చేసిన వారు కచ్చితంగా ఆర్థిక పరిస్థితులను తిరిగి గాడిలో పెట్టాలని లక్ష్యంగా ఉంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడానికి ఆర్థిక ప్రణాళిక చాలా ముఖ్యమని వివరిస్తున్నారు. మంచి ఆర్థిక ప్రణాళిక మీ ఖర్చులపై స్పష్టత, నియంత్రణను తీసుకురావడమే కాకుండా దీర్ఘకాలిక ఆర్థిక శ్రేయస్సుకు బలమైన పునాది వేస్తుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ప్రణాళిక విషయంలో తెలుసుకోవాల్సిన ముఖ్య సమాచారాన్ని చూద్దాం.




### ఆర్థిక స్థితి

మీ ఆర్థిక స్థితి గురించి స్పష్టమైన అవగాహన పొందడం చాలా ముఖ్యం. మీ ఆస్తుల నుంచి మీ అప్పులను తీసివేయడం ద్వారా మీ నికర విలువను లెక్కించాలి. ఖర్చు విధానాలు, పొదుపు ప్రాంతాలను గుర్తించడానికి మీ నెలవారీ ఆదాయం, ఖర్చులను ట్రాక్ చేయాలి. అలాగే మీ ప్రస్తుత పొదుపులు, పెట్టుబడి హోల్డింగ్‌లు, బాకీ ఉన్న అప్పులు, ఇప్పటికే ఉన్న బీమా కవరేజీని కూడా పరిశీలించాలి. ఈ స్వీయ అంచనా మీకు సమాచారంతో కూడిన ప్రణాళికతో ముందుకు సాగడానికి అవసరమైన స్పష్టతను ఇస్తుంది.

### ఆర్థిక లక్ష్యాలు

స్మార్ట్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి స్వల్పకాలిక (1%-%3 సంవత్సరాలు), దీర్ఘకాలిక (5ం సంవత్సరాలు) లక్ష్యాలను ఏర్పరచుకోవాలి. ఇంటి కోసం పొదుపు చేయడం, పదవీ విరమణ కోసం పెట్టుబడి పెట్టడం లేదా మీ పిల్లల విద్యకు నిధులు సమకూర్చడం వంటివి ఉండవచ్చు. స్పష్టమైన లక్ష్యాలు మీ ప్రణాళిక ఉద్దేశ్యం మరియు దిశను అందిస్తాయి. ఇక వీరు జూలై 1 నుంచి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోలేరు! పాన్ కార్డు ఉన్నవారికి అలర్ట్.. ఇది చేయకపోతే రూ.10 వేల జరిమానా! విజయ్ మాల్యాకు వివిధ దేశాలలో ఎలాంటి ఆస్తులు ఉన్నాయి? వాటి విలువ? బంపర్ ఆఫర్.. ఈ మారుతి కారుపై డిస్కౌంట్.. జూన్ వరకే అవకాశం!

### వాస్తవిక బడ్జెట్

50/30/20 నియమాన్ని ఉపయోగించి మీ బడ్జెట్‌ను రూపొందించుకోవాలి. మీ ఆదాయంలో 50 శాతం నిత్యావసరాలకు, 30 శాతం విచక్షణా ఖర్చులకు, 20 శాతం పొదుపు మరియు రుణ చెల్లింపులకు కేటాయించండి. మీ ఖర్చు అలవాట్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలి. మీరు మీ ఆదాయానికి తగ్గట్టుగా జీవిస్తున్నారని, మీ లక్ష్యాల వైపు స్థిరంగా పనిచేస్తున్నారని నిర్ధారించుకోవడానికి అవసరమైన చోట సర్దుబాటు చేయాలి.

### అత్యవసర నిధి

మూడు నుంచి ఆరు నెలల జీవన వ్యయాలను ప్రత్యేక, సులభంగా యాక్సెస్ చేయగల ఖాతాలో పక్కన పెట్టాలి. ఈ నిధి వైద్య అత్యవసర పరిస్థితులు, ఉద్యోగ నష్టం లేదా అత్యవసర మరమ్మతులు వంటి ఊహించని సంఘటనలకు ఆర్థిక పరిపుష్టిగా పనిచేస్తుంది. సంక్షోభంలో అప్పులను నివారించడానికి మీకు సహాయపడుతుంది.

### అధిక వడ్డీ అప్పులు

ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ల వంటి అధిక వడ్డీ రేట్లు ఉన్న అప్పులను చెల్లించడం అత్యంత ప్రాధాన్యతగా ఉండాలి. విలువ తగ్గుతున్న ఆస్తులపై కొత్త అప్పులను నివారించడం గురించి జాగ్రత్త వహిం

### బీమాజి

ఆర్థిక రక్షణకు బీమా చాలా అవసరం. మీ కుటుంబ భవిష్యత్తును కాపాడుకోవడానికి మీకు టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండడం చాలా ముఖ్యం. ఆరోగ్యం, ప్రమాద బీమా కూడా అంతే ముఖ్యమైనవి. అవి మీ పొదుపును కోల్పోకుండా వైద్య ఖర్చులను భరించడంలో సహాయపడతాయి. మీ జీవనశైలి అవసరాల ఆధారంగా మీరు వాహన, గృహ లేదా ప్రయాణ బీమా వంటి ఇతర కవరేజీని కూడా పరిగణించవచ్చు. కొత్తగా ఉద్యోగం వచ్చిందా? ఆ విషయంలో కచ్చితమైన ప్లానింగ్ ఉండాల్సిందే..!


# ఒక్కటి చాలు..




రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది. 'మోమ్యాక్స్-1 వరల్డ్' పేరుతో వచ్చిన ఈ ఆల్ ఇన్ వన్ వరల్డ్ ట్రావెల్ అడాప్టర్.. ప్రపంచవ్యాప్తంగా 200 కంటే ఎక్కువ దేశాలను కవర్ చేస్తుంది. మీ ప్రయాణ సమయంలో ప్లగ్‌లను మార్చడంలో ఉండే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుంది. ఇందులో జపాన్, అమెరికా, ఆఫ్రికా ఖండం (ఏయూ), యూరోపియన్ యూనియన్ దేశాలు, ఇంగ్లాండ్ దేశాల్లో పనిచేసే యూనివర్సల్ అవుట్‌లెట్ ఉంటుంది. కాబట్టి, ఆయా దేశాల్లోని ప్లగ్ పాయింట్లకు అనుగుణంగా దీన్ని వాడుకోవచ్చు. ఇందులో మూడు యూఎస్‌బీ సీ, రెండు యూఎస్‌బీ ఏ, పోర్టులతోపాటు 1 ఏసీ అవుట్‌లెట్ ఉంటాయి. 70 వాట్స్ పవర్‌తో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్లెట్, పవర్ బ్యాంక్, కెమెరా మొదలైన వాటిని నిమిషాల్లో పూర్తిగా చార్జ్ చేస్తుంది. ఈ పరికరాన్ని ఉపయోగించి ఒకేసారి నాలుగు పరికరాలను చార్జింగ్ చేసుకోవచ్చు. ఐఫోన్ల కోసం ఫాస్ట్ చార్జింగ్‌ను సపోర్ట్ చేస్తుంది. ఆపిల్ వాచ్‌తో సహా అన్నిరకాల స్మార్ట్‌వాచ్‌లు, ఐప్యాడ్ వంటి టాబ్లెట్లు, టీడబ్ల్యూఎస్ బడ్స్ వంటివి ఈజీగా చార్జ్ చేస్తుంది. కేవలం 226 గ్రాముల బరువుండే దీనిని ఎక్కడికైనా సులభంగా తీసుకువెళ్లొచ్చు. కాబట్టి, తరచూ ప్రయాణాలు చేసేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉంటుంది. మీ సమయం, డబ్బును కూడా ఆదా చేస్తుంది.ఒక్కటి చాలు.. రోజురోజుకూ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగం పెరుగుతున్నది. ఫోన్, ట్యాబ్, ల్యాపీ.. ఇలా ఒక్కరే మూడునాలుగు ఉపకరణాలను వాడాల్సి వస్తున్నది. వీటికోసం మళ్లీ వేర్వేరు చార్జర్స్ ఉండాల్సిందే! ఇక వేరే దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా.. వేరేవి వాడాల్సిందే! ఈ సమస్యకు ఒకే ఒక్క పరికరం పరిష్కారం చూపుతున్నది.

## పాత ఆదాయం పన్ను విధానానికి నిర్మలమ్మ రాంరాం..

# అందరూ కొత్త విధానంలోనే ఐటీ ఫైల్ చేయాలా..?!



వచ్చే ఆర్థిక సంవత్సరా (2025-26)నికి వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి ఒకటో తేదీన పార్లమెంట్‌కు సమర్పించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సర్వ సన్నద్ధం అయ్యారు. ఎప్పటి మాదిరే వేతన జీవులు ఆదాయం పన్ను చట్టంలో మినహాయింపులు పెంచుతారని ఆశిస్తున్నారు. అయితే భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ).. కేంద్ర ప్రభుత్వానికి ప్రీ-బడ్జెట్ సిఫారసుల పేరిట కొన్ని ప్రతిపాదనలు చేసింది. పాత ఆదాయం పన్ను విధానంలోని మినహాయింపులను దశల వారీగా తొలగిస్తూ ఆదాయం పన్ను చెల్లింపు వ్యవస్థను సంఘటితం చేయాలని సూచించింది. మొత్తం 8.2 కోట్ల మంది పన్ను చెల్లింపుదారులను నూతన ఆదాయం పన్ను విధానంలోకి తీసుకురావాలని ప్రతిపాదించింది. 2024జూలైలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పిస్తూనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 1961-ఆదాయం పన్ను చట్టాన్ని సమగ్రంగా సమీక్షించి ఆధునీకరిస్తామని, టాక్స్ ఫ్రేమ్‌వర్క్‌ను సరళతరం చేస్తామని ప్రకటించారు. ఈ నెల 31 నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త ఆదాయం పన్ను చట్టాన్ని పార్లమెంట్‌కు సమర్పిస్తారని వార్తలొస్తున్నాయి. ఎస్బీఐ ప్రతిపాదించిన ప్రీ-బడ్జెట్ సూచనలివే.. నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్పీఎస్) కింద మినహాయింపు రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంపు. ఆదాయం పన్నుచట్టంలోని 80డీ సెక్షన్ కింద వైద్య ఆరోగ్య బీమా కవరేజీ మినహాయింపు రూ.25 వేల నుంచి రూ.50 వేలకు పెంపు. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి తగ్గించాలి. బ్యాంకు డిపాజిట్లపై పన్ను 15 శాతం చేయాలి. ఆరోగ్య బీమా లేదా ఎన్పీఎస్ పరిమితి రూ.50/75 వేలు లేదా రూ.లక్ష వరకూ పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.74 వేల కోట్ల నుంచి రూ.1.08 లక్షల కోట్లు నష్టం. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం కల వారిపై 30 శాతం పన్ను కొనసాగించినా రూ.10-15 లక్షల మధ్య ఆదాయం గల వారిపై 15శాతం పన్ను విధించాలి. హెల్త్‌కేర్/ ఎన్పీఎస్ మినహాయింపులు రూ.25,000/ రూ.50,000 లేదా రూ.50 వేలు /75 వేలు లేదా రూ.50 వేలు లేదా రూ.లక్ష పెంచాలి. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.16 వేల నుంచి రూ.50 వేల కోట్ల నష్టం. అదే సమయంలో మధ్య తరగతి కుటుంబాలకు రూ.34,000 నుంచి రూ.1.15 లక్షల వరకూ ఆదా అవుతుంది. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై పన్ను 25 శాతానికి పరిమితం చేయాలి. రూ.10-15 లక్షల్లోపు ఆదాయం గల వారిపై 15 శాతం విధించాలి. హెల్త్‌కేర్, ఎన్పీఎస్ మినహాయింపులను బట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.85,000 కోట్ల నుంచి రూ. 1.19 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతుంది. మధ్య తరగతి కుటుంబాలకు బెనిఫిట్లు కల్పించడం వల్ల ద్రవ్య లభ్యతపై మోస్తరు ప్రభావం పడుతుంది. రూ.15 లక్షల పై చిలుకు ఆదాయం గల వారిపై 30 శాతం ఐటీతోపాటు రూ.10-15 లక్షల్లోపు ఆదాయం గల వారికి పన్ను తగ్గింపుతో నేరుగా డిస్పోజబుల్ ఇన్‌కం వల్ల ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందని ఎస్బీఐ పేర్కొంది. ఒకవైపు ప్రత్యక్షంగా ఆదాయం పన్ను చెల్లిస్తూ, మరోవైపు అధిక జీఎస్టీ రేట్లు చెల్లించాల్సి వస్తున్నదని మధ్య తరగతి పన్నుచెల్లింపుదారులు అంటున్నారు. ఇది అసమానతలకు దారి తీస్తుందని చెబుతున్నారు. పట్టణాల్లో ఆహార వస్తువుల ధరలు ప్రజల డిస్పోజబుల్ ఇన్‌కం హరించేస్తాయి. ఫలితంగా ప్రయివేట్ వస్తువుల వినియోగం తగ్గుతుంది. తాత్కాలికంగా ఆదాయం నష్టపోయినా దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఖాజానకు మేలు జరుగుతుందని ఎస్బీఐ ప్రీ బడ్జెట్ సూచనల్లో పేర్కొంది.

## పెట్టుబడిదారులకు శుభవార్త.. ఆ పథకంలో

# పెట్టుబడితో తక్కువ సమయంలో అధిక రాబడి




భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ అనేది స్వల్పకాలిక రుణ సాధనాల్లో పెట్టుబడి పెట్టే రుణ నిధి. సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి ట్రెజరీ బిల్లులు (టి-బిల్లులు), వాణిజ్య పత్రాలు, డిపాజిట్ సర్టిఫికెట్లు, కొలేటరలైజ్డ్ లెండింగ్, బారోయింగ్ ఆబ్లిగేషన్స్ (సీబీఎల్ఓ) వంటి సాధనాల్లో చేస్తారు. వీటి పరిపక్వత కాలం సాధారణంగా 91 రోజుల వరకు ఉంటుంది.

### ఈ నేపథ్యంలో ఈ పథకం ద్వారా వచ్చే ముఖ్య ప్రయోజనాలను తెలుసుకుందాం.

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ ప్రయోజనాలు సాధారణంగా లిక్విడ్ మ్యూచువల్ ఫండ్‌లో ఎంట్రీ, ఎగ్జిట్ రుసుములు ఉండవు. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు స్వల్ప కాలానికి ఉద్దేశించినవి కాబట్టి అవి వడ్డీ రేటు హెచ్చుతగ్గుల నుంచి తక్కువ రిస్క్‌ను ఎదుర్కొంటాయి. కనీస పెట్టుబడి మొత్తం పథకాలను బట్టి మారుతూ ఉంటుంది. పెట్టుబడిదారులు తమ బడ్జెట్ ప్రకారం పెట్టుబడి పెట్టడానికి సరళతను అందిస్తుంది.

### లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పనితీరు

లిక్విడ్ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారునికి భద్రత, ద్రవ్యతను అందిస్తుంది. దీని ప్రకారం ఫండ్ మేనేజర్ మంచి క్రెడిట్ రేటింగ్, డిఫాల్ట్ అవకాశాలు తక్కువగా ఉన్న సాధనాల్లో పెట్టుబడి పెడతాడు. రాబడిని సృష్టించడం కంటే మూలధన రక్షణ చాలా ముఖ్యం. ఇది స్వల్పకాలిక పెట్టుబడి ఎంపిక కాబట్టి, వడ్డీ రేటు హెచ్చుతగ్గులకు ఇది తక్కువ హాని కలిగిస్తుంది.

### వీరికి అదనపు ప్రయోజనాలు

తక్కువ రిస్క్‌తో స్వల్పకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు.

వెంటనే నగదు అవసరం లేని మిగులు నగదు ఉన్న వ్యక్తి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి రాబడిని పొందవచ్చు. లిక్విడ్ ఫండ్లు సాధారణంగా సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ కంటే మెరుగైన రాబడిని అందిస్తాయి. పెట్టుబడిదారులు తరచుగా అత్యవసర నిధిని నిర్మించడానికి తమ డబ్బును లిక్విడ్ ఫండ్లలో పెడతారు. అవసరమైన సమయంలో డబ్బును సులభంగా పొందవచ్చు.

### పెట్టుబడి పెట్టడం ఇలా

లిక్విడ్ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడానికి, మీరు పెట్టుబడి పెట్టాలనుకుంటున్న పథకాన్ని అందించే ఫండ్ హౌస్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. మీరు వెబ్‌సైట్‌లోకి ప్రవేశించిన తర్వాత పెట్టుబడి పెట్టడానికి అవసరమైన దశలను అనుసరించాల్సి ఉంటుంది. లిక్విడ్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి మీరు థర్డ్ పార్టీ పెట్టుబడి యాప్‌లను కూడా ఉపయోగించవచ్చు.పెట్టుబడిదారులకు శుభవార్త.. ఆ పథకంలో పెట్టుబడితో తక్కువ సమయంలో అధిక రాబడి భారతదేశంలోని పెట్టుబడిదారులు తక్కువ సమయంలో అధిక రాబడి వచ్చే పథకాలపై ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా పెట్టుబడి రిస్క్ అయినా పర్లేదు కానీ మంచి రాబడి కోరుకునే వారి సంఖ్య పెరిగింది. ఇలాంటి వారికి లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ మెరుగైన ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com